# వక్రప్రకృతి

రచన :
శ్రీ పి. కేశవరెడ్డి

ఎండి బీటలు వారిన భూమి బాధతో కేక వేసింది. నిర్వీర్యమైన ప్రకృతి నీరసంగా అక్రోసించింది, జారిన కన్నీటిని చప్పరించాడతను. ఉప్పగా ఉందనుకున్నాడు. ఆకలి, దైన్యము, నైరాశ్యము మూర్తీభవించిన ఆ మానవాస్థి పంజరం తారు రోడ్డు మీదపడి పడి నడవ సాగింది. గాలికిపోయే దూదిపింజలా నడుస్తున్నాడతను. భూమి పగుళ్ళలోంచి వేడివాయువులు అనంత ప్రకృతితో బాటు అతన్ని దహించి వేస్తున్నాయి. తమ గొంతు నెవరో నులిమి వేస్తునట్లు అరుస్తూండిన ప్రేపులు ప్రస్తుతం జీవం కోల్పోయినట్లు దూరుకున్నాయి.

తను చిన్నవాడుగ—చాల చిన్నవాడుగ ఉన్నప్పుడు—ఆకలికి ఏడుస్తున్నప్పుడల్లా అమ్మ ఓకథ చెప్పి నిద్ర పుచ్చేది. అలా ఆమె రోజు కథలు చెప్పేది. ఆ కథల్లో ఒకటి తన కింకా బాగా జ్ఞాపకం.

పూర్వం మానవులంతా కలిసి దేవుని దగ్గిర కెళ్ళారట వరాలు పొందటానికి. అపుడు దేవుడు ''మీకు రెండు వరాలు చెప్తాను. అందులో ఒకటి కోరుకోండి'' అని ఇల్లా అన్నాడుట. మీరు వారానికోసరి తలంటి స్నానం చేసి, రోజుకు మూడుసార్లు భోజనం చేస్తారా-లేక-వారానికొకసారి భోజనం చేసి రోజూ తలంటి స్నానం చేస్తారా''

అపుడు ఈమానవులంతా మొదటి వరమే కోరుకొన్నారుట. అలా కోరుకున్నవాడు గనక ఇప్పుడు ఉంటే వాడిని పాతరచేసి ఉండేవాడు తను, ఐనా వాడినని ఏం లాభం? ఒకవేళా రెండోవరమే కోరుకుని ఉంటే ఈపాటికి ప్రపంచంలో నీటి యెద్దడి తాండవించి ఉండేదేమో. నీళ్లే అమృతంలా కరవైపోయేదేమో ఊహూ భూగోళం మీద మూడువంతులు నీరే గదా. మరి నీటి కెలా వస్తుంది కొరత? అసలు మానవుడు మొదటి నుంచి ఇలా ఇంగితం లేకుండా బ్రతుకుతున్నాడు.

ఏది ఏమయినా ఇంకాసేపు తను కడుపులోకి ఏదైనా తీసుకోకుంటే తను తప్పకుండా చస్తాడు.

దూరంగా ఎండిన చింత మోడుకింద ఎవరో కూర్చుని ఉన్నారు. ఆవురావురని ఏదో తింటున్నదామె అతనిలో కాస్తంత జీవం, ఉత్సాహం పుంజుకుంది. అతనిలోని ఎండిన ప్రేవులు కోటి కంఠాలతో మూలిగాయి.

ఆమె తింటున్నదేదో తనకు కాస్త ఇవ్వమని అడగాలి. ఇవ్వకుంటే కాళ్లపైబడి బ్రతిమిలాడాలి. అంతకూ లొంగకపోతే ఆమెనుకొట్టి ఆమె తింటున్న దాన్ని వశపరచుకోవాలి. సుడిగాలి రివ్వున వీచింది. కదలడానికి ఆకులు లేవు. అతను వేగంగా నడవడానికి ప్రయత్నిస్తున్నాడు. అతని మనసు అంతకన్నా వేగంగా పయనించి ఆమె కంచంలో వాలుతూంది.

కాని—ఈపాటికే ఆమె తినటం పూర్తి చేసి, కంచం ఖాళీ చేసి ఉంటే—!

నైరాశ్యం ఒక్కసారిగ కొరడా ఝుళిపించింది.

ఫరవా లేదు. అలా ఐతే ఆమె కడుపును కోసి సగం సగం జీర్ణమయిన ఆహారాన్ని భుజించాలి...

భగవంతునిలో దైవత్వం—అతనిలో మానవత్వం—ఏనాడో నశించాయి—.

నడిచే కొద్దీ తనగమ్యం దూరమయి పోతున్నట్లనిపిస్తూందతనికి. చింత మ్రోడు క్రింద ఉన్న ఆమెను సుడిగాలిలాగ సమీపించాడతను.

"ఏమిటి నువ్వుతింటున్నది. నాకు ఇవ్వవూ?" తగ్గుస్థాయిలో పలుకుతున్న అతని కంఠంతో హెచ్చుస్థాయిలో శృతి కలిపాయి అతని ప్రేవులు.

ఆమె—ఘనీభవించిన ఆకలి—తలెత్తి చూసింది.

"మట్టి—తింటావా?—తిను!"

తుఫాను ఉధృతంగా వీచించి, విధి రాక్షసుని విశ్వాసంలాగ. ఏండ్ల తరబడి ఆర్ద్రిత నెరుగని ధూళి పైకి లేచి శూన్యాకారంలో అదృశ్యమై పోయింది.

కళ్లు చీకట్లు కమ్ముతూండగా కూర్చున్నాడతను. మట్టి—కంచం నిండా ఉంది. ఉండలుగా చేసి తింటూన్నదామె.

నీలాకాశం మేఘరహితమై ఉంది, దేవుని హృదయమంత శూన్యంగా.

అతను చేయి చాచాడు. ఆమె ఇచ్చినమట్టి నోటిలో వేసుకున్నాడు. మ్రింగడానికి ప్రయత్నించాడు. ప్రేవులన్నీ నోటిలోకి వచ్చినట్లయింది.

అతను ఆశగా కంచంలోకి చెయ్యివేశాడు ఆమె వారించలేదు. అందుకు అతని కన్నులు కృతజ్ఞతతో మెరిశాయి.

గుడ్లగూబ కూస్తోంది—పట్ట పగలే—కోయిల కూసినంత స్వేచ్ఛగ—మృత్యువు కూసినంత వికటంగా.




Manufacturing ¼ H.P. 20 H.P.—3 Phase RPM Motors 960, 1450 & 2890 Monoblock set 2 H.P. to 20 H.P.3 Phase 2 HP. to 2½ H.P

*Dealers in Madras City:*—UNITED AGENCIES
96, Arminian Street, Madras-1.
POPULAR ELECTRICALS,
329, Thambu Chetty St, Madras-1

Sole Agents for Eastwhile Hyderabad & Maharashtra State, M/s. Vijai, Agencies 24, Market Road, Secundarabad-3.

*Agents for Cuddapah Dt:*—
M/S. V. S REDDY & CO.,
4/192, Dr. Ayyaswami Pillai St.,
Cuddapah (A.P.)